నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
3 జూలై 2024
పేజీలు 8

**ఇదాశీశ నోంగ్‌రాంగ్**

మేఘాలయ రాష్ట్ర మొదటి మహిళా డీజీపీగా ఇదాశీశ నోంగ్‌రాంగ్ మే 12న నియమితుల య్యారు. ఈ రాష్ట్రంలో మాతృస్వామ్య వ్యవస్థను అనుసరిస్తున్న తెగలు ఖాసీ, గారో, జైంతియా. వీటిలో ఖాసీ తెగకు చెందినవారు నోంగ్‌రాంగ్. ఖాసీ తెగ నుంచి ఒక రాష్ట్రానికి డీజీపీగా నియమితులైన తొలి మహిళగా కూడా రికార్డు సృష్టించారు. ఆమె 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆమె ఈ పదవిలో 2026, మే 19 వరకు ఉంటారు.

# 'రావచ్చు పోవచ్చు రొయ్యలమ్ముకోవచ్చు' అనే పాటను పాడిన వారు?

## తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర ఆవిర్భావం

1. తెలంగాణ ప్రాంతం నుంచి అమెరికా వెళ్లిన తెలంగాణ ప్రవాస భారతీయులు ఎవరి సలహాపై 1999లో అమెరికాలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరంను స్థాపించారు?
   1) కొండా లక్ష్మణ్ బాపూజీ
   2) ప్రొ. జయశంకర్
   3) ప్రొ. కోదండరాం
   4) ప్రొ. హరగోపాల్
2. గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ ప్రవాస భారతీయులను చైతన్యపరచడం కోసం 2007లో ఏర్పాటైన సంస్థ?
   1) గల్ఫ్ తెలంగాణ వెల్ఫేర్ కల్చరల్ అసోసియేషన్
   2) గల్ఫ్ ఎన్ఆర్ఐ అసోసియేషన్
   3) గల్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ
   4) గల్ఫ్ కల్చరల్ అసోసియేషన్
3. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంతో ప్రభావితమైన బీజేపీ ఏ సభలో 'ఒక ఓటు రెండు రాష్ట్రాలు' అనే తీర్మానాన్ని ప్రతిపాదించింది?
   1) రాజమండ్రి సభ 1997
   2) వరంగల్ సభ 1998
   3) కాకినాడ సభ 1997
   4) కరీంనగర్ సభ 1997
4. జతపర్చండి.

| సభ/డిక్లరేషన్ | జరిగిన తేదీ |
|---|---|
| ఎ. వరంగల్ డిక్లరేషన్ | 1.1997, ఆగస్టు 11 |
| బి. సూర్యాపేట డిక్లరేషన్ | 2.1997, మార్చి 8, 9 |
| సి. భువనగిరి సభ | 3. 1997, డిసెంబర్ 28, 29 |
| డి. నిజామాబాద్ సభ | 4. 1996, అక్టోబర్ 27 |

   1) ఎ-4, బి-3, సి-1, డి-2
   2) ఎ-3, బి-4, సి-2, డి-1
   3) ఎ-2, బి-1, సి-4, డి-3
   4) ఎ-3, బి-1, సి-2, డి-4
5. స్టేట్‌మెంట్స్
   ఎ. 1997, జనవరి 19న హైదరాబాద్‌లో పాశం యాదగిరి అధ్యక్షతన జరిగిన సభలో ప్రొ. జయశంకర్ 'తెలంగాణలో ఏం జరుగుతుంది' అనే గ్రంథాన్ని ఆవిష్కరించారు
   బి. హైదరాబాద్ (1997, జనవరి 19) సభలో జర్నలిస్ట్ గులాం రసూల్ ఖాన్ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో నాటి హోంమంత్రి నియోజకవర్గమైన భువనగిరిలో భారత బహిరంగ సభను నిర్వహించాలని తీర్మానించారు
   పై వాటిలో సరైనవి?
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ తప్పు, బి సరైనది
   3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు
6. ఏ సభలో గద్దర్ క్రియాశీల పాత్ర పోషించిన నేపథ్యంలో గద్దర్‌పై 1997, ఏప్రిల్ 6న కాల్పులు జరిగాయి?
   1) నిజామాబాద్ సభ 2) వరంగల్ సభ
   3) నాగారం సభ 4) భువనగిరి సభ
7. ఏ సభలో గోరటి వెంకన్న 'ఇద్దరం విడిపోతే భూమి బద్దలవుతుందా, రావచ్చు, పోవచ్చు, రొయ్యలమ్ముకోవచ్చు' అనే పాటను పాడారు?
   1) భువనగిరి సభ 2) సూర్యాపేట సభ
   3) వరంగల్ సభ
   4) సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ తెలంగాణ మహాసభ
8. స్టేట్‌మెంట్స్
   ఎ. కేంద్ర ప్రభుత్వంలో 1997లో నెలకొన్న రాజకీయ అనిశ్చితి నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ వ్యవస్థల దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన 100 డిమాండ్లతో కూడిన వరంగల్ డిక్లరేషన్‌ను ప్రకటించారు
   బి. భువనగిరి, సూర్యాపేట, ఇతర సభల్లో ప్రవేశ పెట్టిన తీర్మానాలను క్రోడీకరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌ను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో వరంగల్ డిక్లరేషన్‌ను రూపొందించారు
   పై వాటిలో సరైనవి?
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ తప్పు, బి సరైనది
   3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు
9. తెలంగాణ ఐక్యవేదికకు సంబంధించి సరికాని అంశం?
   1) ఉస్మానియా యూనివర్సిటీలో 1997, ఆగస్టు 14, 15 తేదీల్లో ప్రాంతీయ అసమానతలు-అభివృద్ధి ప్రత్యామ్నాయాలు అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సు నేపథ్యంలో 38 ప్రజా సంఘాలు ఐక్యమై తెలంగాణ ఐక్యవేదికను ఏర్పాటు చేశాయి
   2) కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం అయిన జలదృశ్యంలో తెలంగాణ ఐక్యవేదిక ప్రధాన కార్యాలయం ఏర్పాటైంది
   3) తెలంగాణ ఐక్యవేదిక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ఒక నివేదికను రూపొందించడంతో పాటు నాటి తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 41 మంది ఎమ్మెల్యేల్లో 38 మంది సంతకాలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి అనుకూలంగా సేకరించారు
   4) 1998లో ఆదిలాబాద్ జిల్లాలో కలరా వ్యాధి వల్ల 2500 మంది వరకు మరణించిన అంశం తెలంగాణ ఐక్యవేదికలో క్రియాశీలంగా వ్యవహరించిన బీ జనార్దనరావు చొరవ వల్ల అమెరికాలోని వాల్‌స్ట్రీట్ జర్నల్‌లో కూడా ప్రచురితమయ్యింది
10. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒక వ్యక్తి నాయకత్వంలోని ఒకే పార్టీ పనిచేయడం నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ఎన్ని భాగస్వామ్య సంస్థల్లో కలిసి కేశవరావు జాదవ్ నాయకత్వంలో తెలంగాణ జనపరిషత్ ఆవిర్భవించింది?
   1) 18 2) 19 3) 20 4) 21
11. 'భౌగోళిక తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలి' అనే నినాదంతో ఎవరి అధ్యక్షతన 2006, సెప్టెంబర్ 28న తెలంగాణ సంఘర్షణ సమితి ఆవిర్భవించింది?
   1) భూపతి కృష్ణమూర్తి
   2) ప్రొ. జయశంకర్
   3) ఆకుల భూమయ్య
   4) బెల్లయ్య నాయక్
12. సీ విఠల్ అధ్యక్షతన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ప్రాతినిధ్యంతో తెలంగాణ ఉద్యోగుల సంఘం ఎప్పుడు ఆవిర్భవించింది?
   1) 2001, జూలై 25
   2) 2001, ఆగస్టు 25
   3) 2002, జూలై 25
   4) 2002, ఆగస్టు 25
13. నిజాం రాజ్యంలో ముల్తాజం యూనియన్ పేరుతో ఉన్న టీఎన్‌జీవోస్ యూనియన్‌ను స్థాపించిన సంవత్సరం?
   1) 1945 2) 1946
   3) 1947 4) 1948
14. పట్టిక
   ఎ. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం- అల్లం నారాయణ
   బి. తెలంగాణ టీచర్స్ ఫోరం- జీ శ్రీధర్
   సి. తెలంగాణ లెక్చరర్స్ ఫోరం- మురళీమనోహర్
   డి. తెలంగాణ రచయితల వేదిక- నందిని సిధారెడ్డి
   ఇ. తెలంగాణ ధూంధాం- రసమయి బాలకిషన్
   పై వాటిలో సరైనవి?
   1) ఎ, బి, సి 2) బి, సి, డి, ఇ
   3) ఎ, బి, ఇ 4) ఎ, బి, సి, డి, ఇ
15. తెలంగాణ సాహిత్య వికాసం లక్ష్యంగా ఏర్పాటైన తెలంగాణ సింగిడి రచయితల సంఘం పేరులోని సింగిడి అర్థం?
   1) ఇంద్రధనస్సు 2) విప్లవం
   3) వికాసం 4) చైతన్యం
16. తెలంగాణలోని ప్రజా సంఘాల కళాకారులను ఐక్యం చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఎవరి అధ్యక్షతన 2007లో తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఆవిర్భవించింది?
   1) గూడ అంజయ్య 2) గద్దర్
   3) విమలక్క 4) అందెశ్రీ
17. స్టేట్‌మెంట్స్
   ఎ. తెలంగాణ రాష్ట్ర సాధన, తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణే లక్ష్యంగా 2007లో గద్దర్ నాయకత్వంలో మణుగూరు నుంచి బెల్లంపల్లి వరకు 24 రోజులు మహా సాంస్కృతిక శాంతియాత్ర కొనసాగింది
   బి. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బలపడిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన లేటెస్ట్ ఇన్ఫర్మేషన్‌ను మెసేజెస్ రూపంలో తెలంగాణవాదులకు అందించే లక్ష్యంతో 2007లో తెలంగాణ వాది తిరుపతిరావు తెలంగాణ గప్‌చుప్ డాట్‌కామ్‌ను రూపొందించారు
   సి. తెలంగాణ ప్రాంతానికి చెందిన సమగ్రమైన చరిత్ర, సాహిత్యాన్ని అందరికి అందుబాటులోకి తెచ్చే విధంగా 1997లో సహచర బుక్ హౌస్‌ను పునఃప్రారంభించారు
   సరైన సమాధానాన్ని గుర్తించండి?
   1) ఎ సరైనది, బి, సి తప్పు
   2) ఎ తప్పు, బి, సి సరైనది
   3) ఎ, బి సరైనవి, సి తప్పు
   4) ఎ, బి, సి సరైనవి
18. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వివరాలను సేకరించి ప్రభుత్వం, ప్రజల దృష్టికి తీసుకెళ్లే ఉద్దేశంతో 1997లో ప్రొ. జయశంకర్ స్థాపించిన సంస్థ?
   1) సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్
   2) తెలంగాణ సెంటర్ ఫర్ స్టడీస్
   3) తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
   4) తెలంగాణ ఇన్ఫర్మేషన్ స్టడీస్
19. నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ 'నీళ్లు-నిజాలు' పేరుతో పుస్తకాన్ని రచించిన వారు?
   1) శ్రీధర్ దేశ్‌పాండే
   2) ఆర్ విద్యాసాగర్ రావు
   3) ప్రొ. జయశంకర్
   4) ఆర్ మనోహర్‌రావు
20. తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని ఎప్పుడు స్థాపించారు?
   1) 2000, ఏప్రిల్ 27
   2) 2001, ఏప్రిల్ 27
   3) 2001, మార్చి 27
   4) 2000, ఆగస్టు 27
21. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించి జాతీయ స్థాయిలో తెలంగాణ వాదాన్ని బలపరచడానికి 2003లో కేసీఆర్ ఎంచుకున్న వ్యూహం?
   1) ప్రాంతీయ పార్టీల నాయకుల ఆర్థిక సహకారాన్ని పొందడం
   2) వెయ్యి కార్లతో రోడ్డు మార్గంలో ఫలక్‌నుమా ప్యాలెస్ నుంచి ఢిల్లీ వెళ్లడం
   3) ఎన్‌డీఏ కూటమిలోని ముఖ్యమంత్రులను తెలంగాణకు అనుకూలంగా మార్చడం
   4) పైవన్నీ
22. స్టేట్‌మెంట్స్
   ఎ. తెలంగాణ రాష్ట్ర సమితి రెండో వార్షికోత్సవ సభను జైత్రయాత్ర పేరుతో 2003, ఏప్రిల్ 27న కరీంనగర్‌లో నిర్వహించారు
   బి. 2003లో జరిగిన టీఆర్ఎస్ కరీంనగర్ సభకు కేసీఆర్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన నాయకులు మోటార్‌బైకులపై సభకు చేరుకున్నారు
   సి. కేసీఆర్ 2003లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రాజోలిబండ మళ్లింపు విషయంలో మొదటిసారి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రెండోసారి అలంపూర్ నుంచి గద్వాల వరకు పాదయాత్ర చేశారు
   సరైన సమాధానాన్ని గుర్తించండి?
   1) ఎ సరైనది, బి, సి తప్పు
   2) ఎ, బి సరైనవి, సి తప్పు
   3) ఎ, బి తప్పు, సి సరైనది
   4) ఎ, బి, సి సరైనవి
23. మలి దశ తెలంగాణ ఉద్యమకారుల ఆలోచనల నుంచి ఆవిర్భవించిన సాంస్కృతిక వేదిక అయిన ధూంధాం 2002, సెప్టెంబర్ 30న ఎక్కడ ప్రారంభించారు
   1) వరంగల్ 2) కరీంనగర్
   3) కామారెడ్డి 4) ఎల్లారెడ్డి
25. జై బోలో తెలంగాణ సినిమా దర్శకుడు?
   1) రాజమౌళి 2) ఎం శ్రీనివాస్
   3) శంకర్ 4) ఆర్ నారాయణ మూర్తి
26. జై తెలంగాణ పార్టీని 1997లో స్థాపించింది ఎవరు?
   1) భూపతి కృష్ణమూర్తి 2) గద్దర్
   3) పీ ఇంద్రారెడ్డి 4) దేవేందర్ గౌడ్
27. తెలంగాణ సాధన సమితి పార్టీని 2001లో స్థాపించింది?
   1) ఆలె నరేంద్ర 2) ఆకుల భూమయ్య
   3) పాశం యాదగిరి 4) విమలక్క
28. విస్తృత సంప్రదింపుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సరైన సమయంలో ఏర్పాటు చేస్తామని యూపీఏ ప్రభుత్వం రాష్ట్రపతి ప్రసంగం ద్వారా ఎప్పుడు ప్రకటించింది?
   1) 2004, జూన్ 7
   2) 2004, ఆగస్టు 27
   3) 2005, జూలై 7
   4) 2005, సెప్టెంబర్ 6



29. స్టేట్‌మెంట్స్
   ఎ. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై అన్ని పార్టీల అభిప్రాయాలను తెలుసుకోవడానికి 2005, జనవరి 8న యూపీఏ ప్రభుత్వం ప్రణబ్ ముఖర్జీ అధ్యక్షతన దయానిధి మారన్, రఘువంశ ప్రసాద్ సింగ్ సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు
   బి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా 36 రాజకీయ పార్టీలు లేఖలు ఇచ్చాయి
   సరైన సమాధానాన్ని గుర్తించండి?
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ తప్పు, బి సరైనది
   3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి
30. సరికాని అంశాన్ని గుర్తించండి?
   1) 2004 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్‌తో ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో 2004, మార్చి 12న కరీంనగర్‌లో జరిగిన బహిరంగ సభలో 'తెలంగాణ ప్రజల భావోద్వేగాలు మాకు తెలుసు వాటిని మేం గౌరవిస్తాం. వారి కోరికను తీర్చడానికి ప్రయత్నిస్తామని' సోనియాగాంధీ ప్రకటించారు
   2. 2004 ఎన్నికల సందర్భంలో నాటి కేంద్ర మంత్రి ఎల్‌కే అద్వానీ 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో అన్ని పార్టీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా ఏకాభిప్రాయం ప్రకటిస్తే కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం తెలంగాణ అంశాన్ని తన ఎజెండాలోకి తీసుకుంటుందని' ప్రకటించారు
   3) 1998లో కాకినాడలో జరిగిన సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన తీర్మానాన్ని ప్రస్తావిస్తూ నాటి బీజేపీ అధ్యక్షుడు వెంకయ్యనాయుడి కాకినాడ తీర్మానం కాకినాడలోనే ఉంటుందంటూ వ్యంగ్యంగా మాట్లాడారు
   4) 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేసిన టీఆర్ఎస్ పార్టీ 36 అసెంబ్లీ స్థానాల్లో, 12 ఎంపీ స్థానాల్లో విజయం సాధించింది.

24. జతపర్చండి.

| పాట | రచయిత |
|---|---|
| ఎ. రాతి బొమ్మల్లోనా.. | 1. దరువు ఎల్లన్న |
| బి. మాయమై పోతున్నడమ్మా.. | 2. మిట్టపల్లి రవీందర్ |
| సి. వీరులారా వందనం.. | 3. గూడ అంజయ్య |
| డి. అయ్యోనివా నువ్వు అవ్వోనివా.. | 4. అందెశ్రీ |
| ఇ. ఆడుదాం డప్పుల్లా దరువు | 5. అభినయ శ్రీనివాస్ |
| ఎఫ్. ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా.. | 6. మిత్ర |

   1) ఎ-4, బి-6, సి-5, డి-1, ఇ-2, ఎఫ్-3
   2) ఎ-2, బి-4, సి-1, డి-3, ఇ-6, ఎఫ్-5
   3) ఎ-3, బి-6, సి-4, డి-2, ఇ-1, ఎఫ్-5
   4) ఎ-6, బి-5, సి-4, డి-3, ఇ-2, ఎఫ్-1

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-2, | 2-1, | 3-3, | 4-4, | 5-3, |
| 6-4, | 7-2, | 8-2, | 9-1, | 10-2, |
| 11-4, | 12-1, | 13-2, | 14-4, | 15-1, |
| 16-1, | 17-4, | 18-1, | 19-2, | 20-2, |
| 21-2, | 22-3, | 23-3, | 24-2, | 25-3, |
| 26-3, | 27-1, | 28-1, | 29-4, | 30-4. |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
అడ్వైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

